హాస్య కథ

# ప్రియమైన రాక్షసి

## దేవరకొండ గంగాధర రామారావు

నేను హత్య చెయ్యాలని నిర్ణయించుకున్నాను. నా నిర్ణయం మార్చుకోకూడదు అని కూడా నిర్ణయించుకున్నాను. ఎప్పుడూ అన్నది కూడా నిర్ణయమైపోయింది. వచ్చే ఆదివారమే! ఎలాగా అన్నది ఇంకా నిర్ణయించుకోవాలి. అయినా అదెంత పని. ఈ వారం రోజులూ టి.వి. సీరియల్స్, సినిమాలు చూస్తే హత్యకు బోలెడు నూతన విధానాలు తెలుస్తాయి. టి.వి.లు, సినిమాలు వినోదంతోపాటు విషం కూడా రంగరించి అందిస్తున్నారు, వారి ప్రజాసేవలో భాగంగా! లేకపోతే చీమని కూడా చంపని నాలాంటివాడు అవసరం వస్తే ఎలా హత్య చేయగలడూ? నిజానికి నేను చూసిన టి.వి. హత్యలలో మూడు విధానాలు ఎంచుకున్నాను.

ఇంతకీ నేను హత్య చేయదలచుకున్నది నా ధర్మపత్నినే! 'అగ్నిసాక్షిగా పెళ్లాడిన భార్యను ఇంత దారుణంగా హత్య చేయాలనుకోవడం న్యాయమా? నువ్వు మనిషివా? రాక్షసుడివా? మానవాళి నిన్ను క్షమిస్తుందా? నిఖిల లోకం నాకు హర్షం ప్రకటిస్తుందా?' అంటూ మీరు ప్రశ్నల బాణాలు సంధిస్తారని నాకు తెలుసు. అందుకే సమాధానాలు సిద్ధంగా ఉంచుకున్నాను.



అవును. పెళ్లిచూపులలో ఆమె వొలికించిన వయ్యారపు వలలో చేప పిల్లలా ఇరుక్కున్నాను. ఆమెను పెళ్లి చేసుకుని మూడు ముళ్లూ వేశాను. అదే ముహూర్తానికి ఆమె నా మెడచుట్టూ ముప్పై మూడు ముళ్లు వేసిందని తెలుసుకోలేకపోయాను. నేను ఆమెను ప్రేమించాను. ఆమె నన్నూ ప్రేమించింది. మరింత గాఢంగా! అక్కడే వచ్చింది ముప్పు. భార్యలు పెళ్లవగానే భర్తని గట్టిగా పట్టుకుని కొట్టి పడేస్తారు. తమ స్వంత వస్తువు కింద భావిస్తారు. అన్నీ వాళ్లు చెప్పినట్టే చెయ్యాలని కోరుకుంటారు. చేసేదాకా కోసుకు తింటారు. మొగుడు అనే వాడికి ఓ వ్యక్తిత్వం అంటూ ఉందని అంగీకరించరు. నేను అలాగే ఇరుక్కున్నా. అందుకే బయటపడాలన్న ఆరాటం! ఇంకా వివరంగా చెబుతాను. విని, నన్ను అర్థం చేసుకోండి.

పెళ్లయిన కొత్తలో నా భార్య నామీద చూపే అధికారము, నా విషయాల్లో అంటే సిగరెట్టు, పేకాట, మందు పార్టీలు మొదలైన వాటిలో అనవసర జోక్యం నామీద ప్రేమకు నిదర్శనంగా భ్రమించాను. ఆ ప్రేమ ముసుగు వెనుక దాగి ఉన్న ఆవిడ నియంతృత్వ ధోరణి ఆదిలో నేను గ్రహించలేకపోయాను. ఆమె అందం, సొగసూ, వంపులూ నన్ను పూర్తిగా మత్తులో ముంచేశాయి. కళ్లు తెరిచేసరికి చెయ్యి దాటిపోయింది. నా వ్యక్తిత్వం, ధీరత్వం, వీరత్వం, అన్నిత్వాలు ఎప్పుడో కరిగిపోయాయి. ఇప్పుడు ఆమె నామీద పూర్తి పట్టు సాధించింది. ఆమెను కాదనలేని ఏదో నిస్సహాయత నన్నావరించింది.

ఏదో ఓసారి దగ్గానని, మరో రోజు తుమ్మానని, ఓ రోజు వొళ్లు వెచ్చగా ఉందని, మరోనాడు చల్లగా ఉందని ఏదో వంకన మా ఊళ్లో ఓ ప్రాక్టీసులేని డాక్టరు దగ్గరకి లాక్కుపోతూ ఉంటుంది. దొరికిందే చాలని వాడు ఓ కోర్సు 'ఇంజక్షన్లు ప్రారంభిస్తాడు. వారం వారం దొరికిన చోటల్లా నా వంటిమీద సూది పోట్లు పొడిచేస్తాడు. తర్వాత నన్ను బయట కూలేసి వాళ్లిద్దరూ గుసగుసలు, ఇంకొక్క వారం, ఒక్కనెల అంటూ యిప్పటికి సంవత్సరం నించి శరీరం తూట్లుపడేలా పొడుస్తున్నాడు. 'నాకేమిటి రోగం?' అని నిలదీస్తే, 'ఆఁ ఏం లేదు. కొంచెం నీరసంగా ఉంటున్నారు కదా! బలానికి మందులిస్తున్నాను' అంటాడు.

నా సిగరెట్లు పోయాయి. నా పేకాట, జాగరణలు పోయాయి. నా మందు పార్టీలు మంట కలిశాయి. ఆవకాయ లేదు. మిరపకాయ బజ్జీల్లేవు. నా శ్రీమతి నాచేత చప్పిడి కూరలు తినిపిస్తోంది. బలం, బలం అంటూ లీటరు పాలు తాగిస్తోంది. శుభ్రమైన గాలి అవసరం అంటూ నన్ను ఉదయమే లేపి రెండు కిలోమీటర్లు నడిపిస్తోంది. నాతో తనూ నడుస్తోంది, కాపలాదారులా. నా బ్రతుకు బానిస బతుకైపోయింది. ఎప్పటికైనా నా సర్వతంత్ర స్వతంత్ర్య ప్రతిపత్తి సాధించుకోవాలి అంటే ఈ ప్రియమైన రాక్షసిని అంతం చేయాలి? అందుకే ఈ నిర్ణయం! ఏమంటారు?

ఈ చారిత్రిక నిర్ణయం తీసుకున్న రాత్రి నాకు ఓ భయంకరమైన కల వచ్చింది.

నా భార్యను హత్యచేసిన నేరంపై నామీద కేసు పెట్టారు. ఈ వార్త ఊళ్లో పెద్ద సంచలనం లేపింది. కాలక్షేపం లేని మహిళా సంఘాలు నాకు వ్యతిరేకంగా ఊరేగింపులు, ధర్నాలు జరిపారు. కోర్టులో నన్ను బోనులో నిలబెట్టారు. కోర్టుహాలు జనంతో క్రిక్కిరిసి ఉంది. వాతావరణం ఉద్రిక్తంగా ఉంది.

నన్ను తినడానికి వచ్చిన రాబందులా ఓ లాయరు నల్లని గౌను ఊపుకుంటూ నన్ను క్రాస్ ఎగ్జామిన్ చేయడం మొదలుపెట్టాడు.

"మిస్టర్ రావ్. మీ ఆవిడ కిరోసిన్ స్టౌ అంటిస్తూ ప్రమాదవశాత్తూ చీర అంటుకుని ఆ మంటలలో కాలి చనిపోయిందని కదూ మీ సంజాయిషీ!"

'అవును.'

'ఆవిడ కేకలు విని మీరు వెళ్లారా?'

'వెళ్లాను.'

'మంటలార్పడానికి ప్రయత్నించారా?'

'లేదు. నాకు మంటలంటే భయం. దూరం నుంచే ఓ దుప్పటి మీద పడేశాను.'

'అప్పుడేం జరిగింది?'

'ఆ దుప్పటి కూడా కాలిపోయింది. చాలా మంచి దుప్పటి!' విచారంగా అన్నాను. కోర్టులో అందరూ నవ్వారు. ఆ రాబందుడు మాత్రం ముటముట లాడాడు.

'మీరామెను ముట్టుకోలేదు!'

'లేదు.'


ఆ రాబందుడు విజయవంతంగా నవ్వి 'నోట్ దట్ పాయింట్ యువరానర్, వాడికేం పాయింటు దొరికిందో నాకర్థం కాలేదు. రాబందుడు విజృంభించి, గొంతు పెంచి అన్నాడు.


"మిస్టర్ రావ్! పోలీసులు వెంటనే వచ్చారు. మీ చేతుల మీద షర్ట్ మీద కిరోసిన్



## కొవ్వొత్తులు వెలిగించార్ట!

**ఇం**తకూ ఆ వెలిగించిందెవరూ అంటే, వివేక్ ఒబెరాయ్, ఐశ్వర్యారాయ్. సుభాష్ ఘై తీస్తున్న చిత్రంలో కృష్ణుడి పాత్ర పోషిస్తున్న వివేక్ గురించి రకరకాల వార్తలు వినిపిస్తున్నాయి. ఓ సారి ఐశ్వర్యతో విడిపోయాడంటే, మరో సారి మరో అమ్మాయితో ప్రేమాయణం ప్రారంభించాడని. ఇటీవల ముంబయిలోని మౌంట్ మేరీస్ చర్చ్‌లో కలిసి కనిపించారట. అంతే కాదు, కలిసి అక్కడ కొవ్వొత్తులు వెలిగించారట. మనసులో ఏదైనా కోరుకుని దాని సిద్ధి కోసం ఇలా కొవ్వొత్తులు వెలిగిస్తారని అందరికీ తెలిసిందే. మరి వీళ్లేం కోరుకున్నారబ్బా?!





## సెలీన పంట పండిందా?

మునుపైతే తరుణుల వెంట ముసలాళ్లు పడితే "మైం క్యా కరూం రామ్ ముఝే బుడ్డా మిల్‌గయా" అని పాడుకునే అవకాశముండేది. ఇప్పుడో? డబ్బున్నవాడైతే చాలు, ముసలాడైనా, హాయిగా డబ్బుతో వచ్చే సుఖాలన్నీ అనుభవించొచ్చు కదా-అనుకుంటున్నారట సుందరాంగులు. దీనికి నిదర్శనంగా బాలీవుడ్ తార సెలీనాజెత్లీని చెప్పుకోవచ్చు. ఇటీవల రకరకాల మెర్సిడీస్ కార్లు మారుస్తూ, ముంబయి మహానగరవీథుల్లో యమజోరుగా తిరిగేస్తున్నదట. ఇంతకూ సెలీన పంట పండించిన ఆ వృద్ధసుందరు డెవరో?

మరకలున్నట్టు గుర్తించారు. అది కెమికల్ అనాలసిస్‌లో ధృవపడింది."

నేను బిగిసిపోయాను. మౌనం!

"మీరు సెంటుకి బదులు ఒంటికీ, బట్టలకీ కిరోసిన్ రాసుకుంటారా, మిస్టర్ రావ్?"

ఆ వెధవ చమత్కరించాడు. కోర్టు హాలంతా వికటాట్టహాసాలతో దద్దరిల్లింది. నాకు ముచ్చెమటలూ పోశాయి.

'అబద్ధం. అంతా అబద్ధం. అంతా పోలీసుల కుట్ర!' ఆవేశంగా అరిచాను. ఆ లాయరు ఇంకా నన్ను తిట్టడం పూర్తవలేదు.

'మీ శ్రీమతి గ్యాస్ స్టౌ మీదే రోజూ వంట చేస్తారు. అవునా? మరి ఈ రోజు కిరోసిన్ స్టౌ ఎందుకు వాడారు?"

"గ్యాస్ అయిపోయి ఉంటుంది." అన్నాను.

"లేదు. అప్పటికి నాలుగురోజుల క్రితమే మీ యింటికి కొత్త సిలిండర్ ఇచ్చినట్టు రశీదులున్నాయి."

అంటూ ఓ రశీదు కత్తిలా ఝుళిపించాడు. మళ్లీ నేను మౌనం.

'మిస్టర్ రావ్. స్టౌ వెలగాలంటే అందులో కిరోసిన్ ఉండాలి అవునా?'

'అది మీకే తెలియాలి.' అన్నాను వెటకారంగా.

ఆ నల్ల కోటుగాడు కోర్టు హాలంతా కలియజూసి విజయగర్వంతో నాటకీయంగా మొదలుపెట్టాడు. 'మిస్టర్ రావ్. మీ శ్రీమతి అంటించిందని చెప్పే స్టౌలో కిరోసిన్ లేదు. పోసినా ఉండదు. కారణం, దానికి అడుగున రూపాయంత చిల్లుంది.'

అవును. ఉండొచ్చు. మా ఇంట్లో పాత స్టౌలు మూడు తగులబడ్డాయి. సాక్ష్యానికి ఒకటి తెచ్చి వంటింట్లో పెట్టాను.

'మీరే ఆమెమీద కిరసనాయిలు పోసి అంటించారు. అందుకే మీ చేతికి, బట్టలకి కిరోసిన్ మరకలు. మీరే హత్య చేశారు. మీరే... మీరే...!!'

నా చెవులు హోరెత్తిపోయాయి. వెయ్యి కంఠాలు నన్ను 'దోషి' అని అరుస్తున్నాయి. ఇక తట్టుకోలేకపోయాను.

నా భార్యను నేనే కిరోసిన్ పోసి అంటించి హత్యచేశాను.

నన్ను చంపండి. ఉరి తీయండి.' అంటూ, గట్టిగా పలవరిస్తూ లేచాను.

అప్పటికే నా భార్య లేచి దెయ్యంలా ఎదురుగా కూర్చుంది. నా నుదుటిమీద చెమటలు అద్దుతూ గదమాయించింది.

'ఏమిటి నిద్రలో ఆ కూతలు?'

'ఏదో పాడు కల' అన్నాను. ఆవిడ వెళ్లి ఓ మాత్ర తెచ్చి మింగించింది. దేవుణ్ణి ప్రార్థించుకుని మంగళసూత్రం కళ్లకద్దుకుంది.

'సుఖంగా పడుకోండి. పాడు ఆలోచనలు పెట్టుకుంటే పాడు కలలే వస్తాయి.' అని లైటార్పి పడుక్కుంది. నేను దొంగలా అటు తిరిగి పడుకున్నాను.

అతి సులభం అనుకున్న నా కిరసనాయిలు పథకం మన ప్రభుత్వ పథకాల్లాగే మొదట్లోనే బెడిసి కొట్టింది. మళ్లీ ఆలోచనలో పడ్డాను. గృహస్తుకు అందుబాటులో ఉన్న మరో మారణాయుధం నిద్ర మాత్రలు. ఓ యిరవై మాత్రలు పొడిచేసి పాలల్లో కలిపి మా ఆవిడచేత తాగిస్తే ఆమెకు నిద్రలోనే శాశ్వత నిద్ర. కాని ఎలా తాగించడం? ఎప్పుడో శోభనం నాకు తప్ప యిద్దరం కలిసి పాలు తాగలేదు. ఇన్నేళ్ల తర్వాత ముద్దుగా పాలు తీసుకెళ్లి యిస్తే, మీకు బలంగా ఉంటుంది. మీరే తాగండని నాచేత తాగించేస్తుంది. అప్పుడు నాకు రావలసిన స్వతంత్రం ఆవిడకొస్తుంది. ఇలా తర్కించుకుంటూ పడుకున్నాను. మళ్లీ భయంకరమైన కల!

అదే కోర్టు హాలు. అదే రాబందురెక్కల ప్లీడరు. నా ఉరి కోరుతున్న అదే జనం.

లాయరు సమీపించాడు.

"మీ శ్రీమతికి ఏవో సమస్యలున్నాయని. నిద్రమాత్రలు మింగి చనిపోయిందని మీ వాదన. అవునా?"

'అవును. ఆవిడది ఆత్మహత్య!'

'ఆ రాత్రి మీరామె ప్రక్కనే పడుకున్నారా?'

అమ్మో వీడి తెలివి మండా. ఎంత యిరుకున పెట్టాడు. అవునూ అంటే మీరామెతో శృంగారం వెలగబెట్టారా? లేందే కారణమేమిటి? ఆవిడ మాత్రలు మింగినట్టు మీకెప్పుడు తెలిసింది? ఇలా పీక్కుతింటారు. అందుకని ధైర్యంగా

'లేదు.' అన్నాను.

'మరి మీరు ఎక్కడో పడుకున్నారు?'

'పెరట్లో' రెండో అబద్ధం యింకా ధైర్యంగా చెప్పాను.

'ఆ రాత్రి మీ యిద్దరికి ఘర్షణ జరిగిందా? విడిగా ఎందుకు పడుక్కున్నారు?'

"ఆరోజు ఉక్కగా ఉంది. అందుకు బయట దొడ్లో పడుకున్నాను."

'మీరు బయట పడుకున్న విషయం మీ శ్రీమతికి తెలుసా?'

'ఆ విషయం ఆవిణ్ణే అడగండి' అన్నాను ఎంతో తెలివి హాస్యం ప్రదర్శిస్తున్నాననుకుని.

'అఖ్ఖర్లేదులేండి. ముందుగా మీరే ఆవిణ్ణి కలుసుకుంటారు అడుగుదురుగాని!'

కోర్టులో అందరూ నాకు ఉరిశిక్షపడినంత సంతోషించి విరగబడి నవ్వారు. నేను

భయంతో, అవమానంతో ముడుచుకుపోయాను.

'మీరు బయటకు వెళ్లాక మీ శ్రీమతే యింటి తలుపు లోపల గడియ వేసుకున్నారు. అవునా?"

అలాగే జరిగి ఉండాలి కదా! అందుకని 'అవును' అన్నాను.

'ఆ రాత్రి మూడుగంటలకి వర్షం వచ్చింది. మీరు తలుపుకొడితే ఎవరు తీశారు?' నాకేసి క్రూరంగా చూస్తూ ఒక్క ఉరుము ఉరిమాడు లాయరు.

వీడు నా గొంతులో వచ్చి వెలక్కాయ పడేశాడు. ఆవిడ నిద్రమాత్రలు మింగితే తలుపు తీయడం అసంభవం. వర్షం వచ్చింది కనుక నేను లోపలికి వెళ్లాలి. తలుపు తీయలేదు కనుక లోపలికి వెళ్లడం అసంభవం. వర్షంలో తడుస్తూ పడుకోవడం అసంభవం. ఇన్ని అసంభవాల నుంచి బయట పడాలంటే ఒకే ఒక్క సమాధానం. ధైర్యంగా అబద్ధం.

'ఆరాత్రి వర్షం రాలేదు.' నిక్కచ్చిగా చెప్పాను. ఆ లాయరు వళ్లికిలించాడు. అంటే నేను మునిగిపోయానన్నమాట.

'ఆరోజు వర్షం వచ్చినట్టు వార్తా పత్రికలో వ్రాశారు. తన ఎరువుల బస్తాలు తడిసిపోయాయని మీ పక్కింటాయన దరఖాస్తు పెట్టుకున్నారు.'

నేను దొరికిపోయాను. చేసేది లేక మొండిగా అన్నాను. 'అదంతా నాకు తెలియదు. మా ఇంట్లో వర్షం పడలేదు.'

'అంటే మీ ఇంటికి పెద్ద గొడుగు వేయించారా?'

వాడి వెకిలి హాస్యానికి కోర్టుహాలు నవ్వులతో విజిల్స్‌తో దద్దరిల్లింది. నాకు మతి భ్రమించింది. 'అవును. నా భార్యని నేనే చంపాను. నన్ను శిక్షించండి. నరకండి. ఉరితీయండి.' అంటూ భోరున ఏడ్చాను. పలవరింతలకి మెళుకువొచ్చింది. మళ్లీ మామూలే. మా ఆవిడ. తిట్లు. మాత్రలు. మంగళ సూత్రాలు. దేవుడు.


ఇప్పటికి రెండు స్కీములు దెబ్బతిన్నాయి. తెలిసిందేమిటంటే చంపడం మాటలు కాదు. అందులోనూ కోర్టు కోరల్లోంచి బయటపడ్డం సామాన్య మానవుడి తరం కాదు. నల్లకోటు గాళ్లని తక్కువ అంచనా వేయకూడదు.

పోలీసుల్నీ, డాక్టర్లనీ, ఫోరెన్సిక్ ఎక్స్‌పర్ట్‌లని సాక్షులనీ యావత్తు ప్రపంచాన్నీ తలక్రిందులు చేసి హత్యానేరం నుండి బయట పడగలిగేది ఒక్క రాజకీయనాయకులు. నాలాంటి చవట కాదు. మనం నల్లిని చంపినా కటకటాలు లెక్కెట్టిస్తారు.

పట్టువదలని విక్రమార్కుడిలా ఆఖరి ప్రయత్నం చేయాలనుకున్నాను. ఓల్డు ఈజ్ గోల్డు అన్నారు మన పెద్దలు. కత్తి! కత్తి కూడా అక్కర్లేదు. టొమాటోలు కోసే చాకు చాలు. మా ఆవిడ అధరం నాజూకు. రుధిరం నాజూకు, హృదయం నాజూకు. చిన్న పోటు చాలు , కూలు.

ఆరంగుళాల కత్తి, సారీ చాకు జేబులో పెట్టుకు తిరుగుతున్నాను. ఆ రోజు ఆదివారం. మా ఆవిడ ముస్తాబై వచ్చి అంది. 'నడవండి. ఈ రోజు మీకు ఆఖరి ఇంజక్షన్. ఇక మీరు హాయిగా ఉండొచ్చు!'

నాకు నవ్వొచ్చింది. ఆ మాటలు నేననాలి. నిజం! యిదే ఆవిడ నాకిప్పించే ఆఖరి ఇంజక్షన్. ఇక నేను హాయిగా ఉంటాను. ఆవిడ ఉండదు ఈ లోకంలో!



డాక్టరు రెండు జబ్బలమీదా రెండు ఇంజక్షన్లు నిర్దాక్షిణ్యంగా పొడిచి, వెళ్లి పక్కరూములో కూర్చోమన్నారు. యథాప్రకారం ఇద్దరూ గుసగుసలు మొదలుపెట్టారు. కుతూహలం కొద్దీ తలుపు పక్కగా నుంచుని విన్నాను. ఇలా సాగింది వారి సంభాషణ.

'మిసెస్ రావ్, మీవారి ఎక్స్‌రేలు, బ్లడ్ రిపోర్ట్ అన్నీ చూశానమ్మా. క్షయ వ్యాధి పూర్తిగా నయమైంది.'

నా గుండెలు ఝల్లుమన్నాయి. నాకు క్షయవ్యాధా? "డాక్టర్. మీ ఋణం తీర్చుకోలేను. ఇంతకాలం ఆయన మనస్తత్వం కనిపెట్టి ఓర్పుగా వైద్యం చేశారు." నా భార్య గొంతు గాద్గదికమైంది.

"లేదమ్మా. అతనికి ప్రాణభిక్ష పెట్టింది నువ్వు. నీ అనురాగం, నిరంతర సేవా అతణ్ణి కాపాడాయి. అతను పరమ మూర్ఖుడు. భయస్తుడు. నీకు 'క్షయ' అంటే బెంగతో ప్రాణం మీదికి తెచ్చుకుంటాడు. చెప్పిందే తన అలవాట్లు మానడు. నువ్వు అతనివల్ల ఎంత బాధ అనుభవించావో, ఎంత అవమానానికి, తిరస్కారానికి గురయ్యావో నాకు తెలుసమ్మా. నిజంగా నువ్వు దేవతవి!"

నా భార్య నయనాలు అశ్రుపూరితాలయ్యాయి. నా హృదయం ద్రవించింది. ఆమె నా కోసం చేసిన త్యాగం తలుచుకుంటే నా కళ్లనుండి అశ్రువులు ధారగా కారాయి. నా కత్తితో నన్నే పొడుచుకోవాలన్నంత ఆవేశం వచ్చింది. కృతజ్ఞతా భారంతో కృంగిపోయాను.

నా భార్య కళ్లు తుడుచుకుని బయటకు వచ్చింది. నేనూ కళ్లు తుడుచుకుని బయటకు వచ్చాను. ఇద్దరం రిక్షా ఎక్కాం. 'అంతా విన్నాను' అన్నాను ముక్తసరిగా.

'విన్నారా? మంచిది. ఎలా చెప్పాలా అని సతమతమౌతున్నాను. ఇంకా ఆ కత్తి ఎందుకు? బయట పారేయండి.

'కత్తా? నీకెల్లా తెలుసు?'

'మీ సీరియల్ పలవరింతల్లో నాకన్నీ తెలుస్తున్నాయి.'

నేను కత్తి అవతలకు విసిరేశాను. ఇంటికి వచ్చాం. సోఫాలో ఆమె ఒడిలో వాలిపోయి ఆమె గుండెలను నా కన్నీటితో తడిపేశాను.

'బాధపడకండి. మీ ఆరోగ్యం బాగుపడింది. అదే నాకు పదివేలు. మీలాంటి పిరికి హంతకులకి యిదే శిక్ష!' అని తన కౌగిలిలో బంధించింది. ఎంత ప్రియమైన రాక్షసి! ఎంత మధురమైన శిక్ష! ■

### సయీఫ్ అలీ కూడా...

సోనాలీబెంద్రేను ప్రశంసించటం ప్రారంభించాట్ట. సోనాలికి పెద్దగా చిత్రాలు లేకపోయినా, పొగిడేవారికి మాత్రం లోటు లేదు. ఏదో షో సందర్భంగా విదేశాలకు కలిసి వెళ్లిన సయీఫ్, తనతో కూతురు సారాను కూడా తీసుకెళ్లాట్ట. ఇహనక్కడి నుంచీ సారా సోనాలికి విసనకర్ర అయిపోయింది. సయీఫ్ 'కల్ హో నహో' చిత్రం షూటింగులప్పుడు సోనాలికి మంచి మిత్రుడయ్యాట్ట కూడా. అంతా బాగానే వుంది కానీ, సయీఫ్ అలీ అర్ధాంగి అమృత కీ సంగతి తెలియదా ఏంటి చెప్మా?

